# చెలి - by సునీల్ దొడ్డపనేని

Back Home
ఈ పేజీని పంపండి

నీ కోసం వేచాను, ప్రతి దిక్కూ చూసాను
ఎప్పటికైనా కనిపిస్తావని
ఎద తలుపులు తెరిచాను పదకవితలు పరిచాను
గుండె గూటిలో నిను ఉంచాలని

తను లేనిదే నేను లేను, తన తోడిదే నా లోకం!
ఇది తనకెలా తెలిపేది, అసలెలా తనని కలిసేది !!

సాయంత్రం వేళైనా సుప్రభాతం లా కవ్విస్తావు
నీరెండని నిండు వెన్నెలగా చేసి మరిపిస్తావు
కలల అలలలో వెల్లువై నను ముంచెత్తుతావు
విరులు తేనియలు మదిపై చల్లగా చల్లి పోతావు

అర కన్నుల సోయగాలు, పలు వన్నెల పరువాలు!
ఆ నడకలో హొయలు, తీస్తాయిలే ప్రాణాలు !!

ఎద లోతుల్లో పదిలం నీ రూపం
ఎందుకే ఇలా కనిపించక కవ్వించడం
ఆమనిలా మధుగా మిసిసిలా ప్రతి పదమున పదనిసలు
నన్ను నన్నుగా ఉండనీయదే నీ మాయలో పడ్డ పిచ్చి మనససలు

విరబూసిన అందాలు, తడి చేసిన నల్లని కురులు!
తనని తాకి వీచే మలయ మారుతాలు, శ్వాసగా మారితే అది చాలు !!

---

మీ సూచనలు, అభిప్రాయాలు రచయిత సునీల్ దొడ్డపనేని కి తెలియచేయండి.
మీ అభిప్రాయాలు రచ్చబండ లో తెలియచేయండి